
# మరణానికి ముందు



ముదిగొండ శివప్రసాద్

డాక్టరు ఆనందరావు సరదాగా నవ్వుతూనే చదరంగం ఎత్తువేశాడు. కాని పక్కన ముగ్గురి ముఖాలలోనూ కత్తివేస్తే నెత్తురు చుక్క లేదు — కారణం అర్థంకాలేదు ఆనందరావుకి — మరొకటి రెండు నిమిషాలు సహించాడు చివరకు తెగించి అడిగాడు.

"ఏమయ్యా ఏమైందిమీకు— ఎందుకు సరిగ్గా ఆడటంలేదు?" అని —

వెంకటప్పయ్య ఏదో అవ్యక్తంగా గొణిగాడు, నూతిలోంచి వచ్చినట్లున్నై ఆ మాటలు.

"అప్పటివరకూ ఆనందరావు ఏదో నిర్లక్ష్యంగానే వున్నాడుగాని ఈ గొణుగుడు ఆయనలో ఏదో తీవ్రమైన అనుమానాన్ని రేకెత్తించింది. షణ్ముఖంపిళ్లై వైపు చూశాడు. పిళ్లై తనతోపాటు అదే ఆటగాడు. వెంకటప్పయ్య తనకూ పర్ట్నర్‌గావుంటే, కోటేశ్వరరావు పిళ్లైతో కలిసి ఆడుతుంటాడు..." ఆనందరావు అందరి ముఖాలు చూశాడు—అందరికళ్లల్లోనూ ఏదో భయం గూడు కట్టుకొనివుంది. ఇందాకటినుంచి పిళ్లై యాంత్రికంగా మాత్రమే తనతో ఎత్తులు వేస్తున్నాడని తెలిసింది...

ఆనందరావు గట్టిగా నిట్టూర్చి చదరంగం బల్ల వదిలి అరుబయట ఉన్న సిమెంటు బెంచి మీదికి వచ్చాడు. పక్కన ముగ్గురూ ఆయనను అనుసరించారు. ఆనందరావు మార్కోపోలో సిగరెట్టు వెలిగించి గట్టిగా ఒకదమ్ము పీల్చి, వాళ్ళ ముఖాలలోకి చూశాడు, వాళ్ళముఖాల్ని సరిగ్గా ఆనందరావుకు చూపలేకపోయారు — ఆనందరావుకు చికాకు కల్గింది. ఆ చికాకులో నవ్వు కూడావచ్చింది. మెల్లగా పిళ్లై భుజంతట్టి "పిళ్లై' ఏమిటి విశేషం?" అన్నాడు —

పిళ్లై అటూ ఇటూ చూశాడు ... అంతా ఊపిరి బిగపట్టారు ఏం చెబుతాడోనని. పిళ్లై చేస్తున్న ఉచ్ఛ్వాసనిశ్వాసాలు ప్రశాంత ప్రకృతిలో స్పష్టంగా ధ్వనిస్తున్నాయి, ఆనందరావు పొగను అలవోకగా వదిలాడు. గదిలోపలి గోడ గడియారం ఎనిమిది గంటలు కొట్టింది. వెంటనే సైరన్ యముని శంఖారావంవలె గర్జించింది— తడబడుతూ పిళ్లై అన్నాడు.

"ఆనందం— నేను రేపురాత్రి చనిపోతాను—

ఆనందం కొంచెం ఆందోళన చెందాడు. అయినా అదిపైకి కన్పడనీయకుండా

"ఛ ఊరుకో పిళ్లై— ఏమిటి అసత్యమైనమాట' అన్నాడు.

"నీకు తెలియదు ఆనందం, నాకు మధ్యాహ్నం కల వచ్చింది. అందులో రేపు అర్ధరాత్రిలో నా జీవితం సమాప్తి చెందబోతున్నదని యమ ధర్మరాజు చెప్పాడు ... ప్రతి అక్షరాన్ని నొక్కుతూ భయంకరంగా చెప్పాడీమాటను.

ఆనందం తెచ్చిపెట్టుకున్న నవ్వుతో "అది పగటికల పిళ్లై" అన్నాడు. కాని పిళ్లై గుండె దడను మాత్రం తగ్గించలేదు. పిళ్లై ఇలా అన్నాడు.

"సామాన్యంగా నాకుకలలు రానంత గాఢంగా నిద్రపడుతుంది. ఎప్పుడన్నావస్తే నిజమౌతుంది. ఇవాళకూడా మామూలుగా ఒంటిగంట వరకూ పనిచేసి ఫైళ్ళు అవతలపెట్టి పూర్తిని ఈజీ చైర్‌లో నడుంవాల్చాను. ఇంతలోకే ఎవరో పిలిచిన శబ్దం; ఎవరా అనిఆశ్చర్యంతో కళ్ళుతెరచి చూశాను, ఎదురుగా యమధర్మరాజు దున్నపోతు మీదఎక్కివచ్చి. "పిళ్లై రేపురాత్రి 12గంటల తరువాత మా ఊరు రావాలి. అని పిలిచాడు— నేను భయపడిపోయాను. ఏమి జవాబు చెప్పాలో తెలియలేదు. వణుకు పుట్టింది. కెవ్వున కేక వేశాను అవ్యక్తంగానే. బయటనుండి ప్యూన్ పరుగెత్తుకుంటూ వచ్చాడు. "ఏం జరిగిందిసార్" అంటూ— కళ్లుతెరిచాను— చుట్టూచూశాను, ఫాన్

గిరగిరా తిరుగుతున్నది...గది మొత్తం విశ్వబ్దంగా అవ్పుదర్థమైంది. ఇది కల అని. వెంటనే ముఖం కడుక్కొని టీ తెప్పించుకొని తాగాను. ఇదిగో చూడు అప్పుడు ప్రారంభమైన గుండెదడ ఇప్పటికి తగ్గలేదు."

ఆనందం చిరునవ్వు నవ్వుతూ వెంకటప్పయ్య. కోటేశ్వరరావుల ముఖాలు చూశాడు.

వాళ్ళిద్దరూ శవాలవలె వీలుక్కుపోయి వున్నారు.

"ఏమిటిది?" ఆనందం ప్రశ్నించాడు.

వెక్కి వెక్కి ఏడుస్తూ సంయుక్తంగా ఇలా అన్నారు:

"మాకూ అలాంటి కలే వచ్చింది."

"ఛ! ఊరుకోండి. ఎవరైనా వింటే నవ్వి పోతారు." ఆనందం మందలించాడు.

"ఆపదుల జీవితం గడిపారు. ఇంకా పసితనంపోలేదు మీకు." ఆనందం ఇంకా ఏదో అనబోతుండగానే పిల్లి అందుకొని "కలలగూర్చి నాకు తెలియదు ఆనందం. ఊరుకో." అని గద్గద స్వరంతో "పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుంది. ఒకే కల ముగ్గురికి వచ్చింది. ఒకే క్షణాన వచ్చింది. ఒకేచోట జీవిస్తున్న ముగ్గురు మిత్రులకు వచ్చింది. దీనివిబట్టి నీవేమి భావిస్తున్నావు. రేపు మేము మరణించడం ఖాయం, కాదా!!" పిల్లైకళ్ళల్లో నీలాలు సుళ్ళు తిరిగాయి.

ఆనందం ఒక్కసారి గట్టిగా నిట్టూర్చి ఇలా అన్నాడు—

"చూడండి! నేను చెప్పేది శ్రద్ధగా వినండి మీకేరకమైన కలవచ్చిందనీ, ఏక కాలంలో నలుగురికి వచ్చిందనీ చెపితే ఎవ్వరూ నమ్మరు—పైగా..." ఇంకా ఏదో చెపుతూవుండగా వెంకటప్పయ్య ఆనందానికి అడ్డుతగిలి "నలుగురికి వచ్చిందంటావేమిటి ఆనందం" అన్నాడు.

ఆనందం నవ్వి "ఔను. నాకూ అదే కల వచ్చింది" అన్నాడు కనుబొమ్మలను విచిత్రంగా కదిలిస్తూ— మిగిలిన ముగ్గురూ ఈ మాట విని జీవించి వున్నారో, నిర్జీవులై వున్నారో పోల్చుకోవడం కష్టం.

ఆనందం ఇలా అన్నాడు: "నాకూ ఇలాగే కల వచ్చింది. కానీ నేనెవరితోనూ ఏమీ చెప్పలేదు. ఏమని చెప్పాలి? ఎందుకు చెప్పాలి? ఎలా చెప్పాలి? చెపితే నమ్ముతారా? ఇది హేళనవాదానికి నిలిచే విషయం కాదని కొట్టిపారేయరా!! లేదు నము తారసుకుందాము. నమ్మించి మనం

"ఏరా జగన్నాధం. నిద్ర రాకుండా ఉండడానికేదైనా చిట్కా చెప్పు"

"క్లాసు పుస్తకాలు మానేసి ఏదైనా నవల చదువుతే సరి!"

ఆకవు సత్యనారాయణరావు,
తాడేపల్లిగూడెం.

చేసేదేమిటి? ఇతరుల నమ్మకం వలన నమ్మకపోవడం వలన మన జీవనప్రయాణంలో రాబోయే మార్పు ఏమీ ఉండదు కదా. ఆనందం ఒక్క నిమిషం ఆగాడు. ఊపిరి పీలుకున్నాడు. సిగరెట్ వెలించి అందుకని...అంటూ ఆనందం ముగ్గురి ముఖాలలోకి చూచాడు.

వాళ్ళ కళ్లు ఆనందం వేపు ప్రశ్నార్థకంగా తిరిగి వున్నాయి—ఆనందం అన్నాడు: "అందుకని— మీరేమి ఆశ్చర్యపడకండి లేదా దిగులు పడకండి. ఎలా కావాలో అలా అవుతుంది. మీ మీ పనులు చూచుకోండి. బ్రతికి బాగుంటే తిరిగి రేపు కలుసుకుందాము."

కోటేశ్వరరావు అన్నాడు ఏడుస్తూ "రేపు అర్ధరాత్రికిట మనం పోయే"

ఆనందం "సరే రేపు సాయంత్రం మళ్ళీ కలుసుకుందాము" అంటూ లేచి నిలబడ్డాడు. మిగిలిన ముగ్గురూ లేచారు...ఆనందం చక చకా నడుస్తూ వెళ్ళాడు మిగిలినవారు భారంగా భూమి క్రుంగిపోయేట్లుగా అడుగులు వేశారు.

• • •

రాత్రి కోటేశ్వరరావుకు ఎంత దుర్భరంగా గడిచిందో వర్ణించడం కష్టం. అసలు కాసేపైనా నిద్రించాడో లేదో కూడా ఎవ్వరికీ తెలియదు.

ఉదయమే పెద్దకొడుకు వచ్చి "నాన్నా టంక్ కాల్ వచ్చింది." అన్నాడు— "నువ్వే మాట్లాడు" అన్నాడు కోటేశ్వరరావు.

"కాదు. నీవే రావాలిట"

"సరే!"

పాతాళానికి దిగబడుతున్నట్లు అడుగులు వేస్తూ వెళ్ళి ట్రంక్ కాల్ అందుకున్నాడు. "హలో... ఎవరూ మాట్లాడుతున్నది? ఓహో! కిషన్ చంద్ గారా! నమస్కారం! ఏమి సంగతి. లారీలు వచ్చాయా! ఎంత? యాభైవేలా? ఎవరి పేరున పంపమంటారు"...కోటేశ్వరరావు ఫోన్ చేతిలో పట్టుకొని ఆలోచనలో పడాడు. యాభైవేలచెక్కు ఎవరి పేరున పంపాలని అడుగుతున్నాడు... ఎవరి పేరున పంపాలి? ఎవరి పేర? తన పేరునైతే...అయ్యో...తాను రాత్రి పన్నెండు గంటలకు...కోటేశ్వరరావు చేతిలోనుండి ఫోన్ క్రిందపడిపోయింది... ఏడుస్తూ గదిలోకి వెళ్లిపోయాడు.

తండ్రి ఏడుస్తూ వెళ్లడం కొడుకు చూశాడు. ఏం కొంప మునిగిందోనని ఆయన భయపడాడు. "నాన్నా ... నాన్నా ... అంటూ వెళ్ళాడు కాని అప్పటికే కోటేశ్వరరావు తలుపులు బిగించుకొని లోపల పరుపుపై దుఃఖంతో దొర్లుతున్నాడు. నిరాశతో పెద్దకొడుకు క్రిందికి వెళ్ళాడు. ఇంట్లో వాళ్ళందరికీ ఏదో చెప్పాడు...

మధ్యాహ్నమైనా కోటేశ్వరరావు గది వదలి బయటకు రాలేదు... దాదాపు ఒంటి గంటకు కడుపులో ఆకలి అవుతున్న ఛాయలు కన్పించాయి. గత్యంతరంలేక క్రిందికి దిగివచ్చాడు. నోట్లో నీళ్ళు పోసుకుని పుక్కిలించి ఉమ్మేసి అన్నానికి కూర్చున్నాడు. ఒక ముద్ద తిన్నాడు. రెండవ ముద్ద నమిలాడు. ఒక గుక్క నీళ్ల మింగలేకపోయాడు. గొంతు పట్టేసింది. అర్ధరాత్రి పన్నెండు గంటలకు...ఎంగిలి చేత్తోనే ఏడుస్తూ పరుగెత్తి పోయాడు గదిలోకి...

సాయంత్రం మూడు గంటలకు ప్లీడరును పిలిపించాడు. భార్యనూ, తల్లినీ, పెద్దకొడుకునూ పురిటికి వచ్చిన కూతుర్నూ పిలిపించాడు. అందరినీ చుట్టూ కూర్చోబెట్టుకున్నాడు. చిన్నకొడుకు హైస్కూలుకు వెళ్ళాడు. ఇంకా వదలలేదు స్కూలు. కోటేశ్వరరావు అన్నాడు: "చూడండి నేనిప్పుడు వీలునామా వ్రాయబోతున్నాను ... మీకొక అరగంట సమయమిస్తున్నాను. మీ మీ అభిప్రాయాలు చెప్పండి ఈలోపల ఆలోచించుకొని. ఈమాట అని ప్లీడరును తీసుకొని అవతల గదిలోకి వెళ్ళాడు ఏకాంతంగా తన బ్లాక్ మనీ, వగైరా ఎకౌంట్లు గూర్చి సలహాలు తీసుకునేందుకు.

వీలునామా వార్త పిడుగువలె, కార్చిచ్చువలె ఆ ఇంటో కల్లోలం కలిగించింది ముసలి తల్లి ఎందుకింత హఠాత్తుగా వ్రాస్తునాడో తెలియక కొంతసేపు విచారించింది. అయినా ఇప్పుడు బాధ

ఆర్యన్ వారి

కళ్యాణి : గర్భపాతములో బాధపడు స్త్రీలకు ఆరోగ్యము, సంతాన సౌభాగ్య ప్రాప్తి నొసగు టానిక్.

అమృతవల్లి సారస : రక్తము శుద్ధిచేయు టానిక్. స్త్రీ పురుషులు అన్ని ఋతువులలోను సేవింపవచ్చును.

తయారుచేయువారు :

ఆర్యన్ డ్రగు కంపెనీ—తణుకు,

అన్ని మందుల షాపులలో దొరకును. A.P.

ఉత్తమ చికిత్స!

ఏ కారణముల చేతనైనా



దాంపత్యసౌఖ్యం అనుభవించలేనివారు


15 పైసల స్టాంపుతో సంప్రదించండి

సెక్సుస్పెషలిస్టు

డా॥ ఎ. పూర్ణచంద్రరావు

(P.W.D. క్వార్టర్సు) N.D.F.N.F.U.(CEYLON) R.A.M.P.

గవర్నరుపేట - విజయవాడ-2.



"రాధాకృష్ణా వసంతోత్సవం"
(విజయవాడ కనకదుర్గ గుడి సమీపం)

ఫొటో: శంఖం లోకేశ్వర్, పేరాల

# మరణానికి ముందు

పదేందుకు కూడా తీరిక లేదు. ఎవరెవరి బ్రతుకులగూరి వాళ్ళు జాగ్రత్తపడాలి.

అరగంట దాటింది. అంతా సమావేశమైనారు. పెద్ద కొడుకు ఇలా అన్నాడు: "నాన్నా! నేను నీ దయవల్ల ఏదో ప్రయోజకుడనై పదిరూపాయలు సంపాదించే స్థితిలో ఉన్నానేకాని పోగొట్టే స్థితిలో లేను. పైగా కుటుంబ భారమంతా నువ్వే. నువ్వు కాకపోతే నేను. మరెవరు చూస్తారు? ఒకామె కన్నతల్లి మరొకామె స్వయంగా నాయనమ్మ. వేరొకడు రక్తం పంచుకొని పుట్టిన తమ్ముడు. వీళ్ళ క్షేమం కన్నా నాకు వేరే మరేం కావాలి. కాబట్టి లంకంత వ్యాపార వ్యవహారాలకోసం అమ్మగారిపేర, తమ్ముడి పేర, ఏకొంత రూపంలోనూ మీరు ఉంచిన ఆస్తినంతా నా స్వాధీనం చేయించండి! వీటన్నిటి అజమాయిషీ నేను తప్ప మరెవరు వహించగలరు? ఏమంటావమ్మా..." అని తల్లివైపు తిరిగాడు...

కోటేశ్వరరావు భార్య కళ్ళనీళ్ళు పెట్టుకొని: "మాటించి, అబ్బాయి రత్నంలాంటి వాడే— కాని రాబోయే కోడలు ఎలాంటిదో ఎవరికి తెలుసు — అందువలన జీవనభృతికోసం కంపెనీలో వాటా వ్యవహారమంతా అబ్బాయికే ఇచ్చేసి. జవహరీ. రెండు లక్షల డబ్బు నా స్వాధీనం చేయించండి" అని కోరింది—

ముసలి తల్లి "ఒరే నాయనా! బెల్లం పారేసి ఆకు నాకినట్లు ఔతుంది నాగతి. చెరువు కింద పొలం నా పేర వ్రాయి. దానవిక్రయాధికారాలతో సహా. అది నీ స్వార్జితం కదా!" అన్నది.

ఇందుకు పెద్ద కొడుకు అంగీకరించలేదు. ఆడవాళ్ళు వ్యవహారాలూ, ఆస్తులూ నిభాయించుకోలేరు సరికదా, తన జీవితమంతా ఆస్తి అంతా కూడా వాళ్ళ సేవ కోసమే కాబట్టి వాళ్ళ పేర ప్రత్యేకంగా ఏమి ఉండడానికి వీలు లేదన్నాడు... కోటేశ్వరరావు భార్య మాత్రం ససేమిరా తన పట్టు వదలనన్నది. వ్యవహారం క్రమంగా మాట్లాట నుండి కొట్లాటలోనికి దిగింది. "నీవెంత" అంటే "నీవెంత" అనే స్థితి వచ్చింది. ముసలి తల్లి దాన విక్రయాధికారాలను వదులుకోవడానికి సిద్ధపడింది కాని తన పేర జీవితాంతం వరకైనా కొంత ఆస్తి ఉండటం అవసరం అన్నది.

కోటేశ్వరరావుకు క్రమంగా పిచ్చి ఎక్కుతున్నది. పరమాత్మా! ఏమిటీ దారుణం! అనుకున్నాడు. వివాదం క్రమంగా తీవ్ర స్థాయిని చేరుకున్నది. దానితో పరస్పర నిందారోపణలతో ఆగకుండా ఎవరెవరు కోటేశ్వరరావుకు తెలియకుండా ఏయే అక్రమాలు చేశారో, ఆ జాబితానంతా పఠించారు. ముసలి తల్లి కోటేశ్వరరావు భార్యకు అంటే తన కోడలికి రంకుతనం అంటగట్టింది. ఆమె తిరిగి అత్తగారిపై ఇంచుమించు అలాంటి ఆరోపణే చేసింది... దాదాపు మతి చెడిన కోటేశ్వరరావు పిచ్చి కేక పెట్టాడు. "పొమ్మండి అంతా కలిసి. నా ఆస్తి మొత్తం రామకృష్ణ మిషన్‌కో వ్రాసి ఇస్తాను" అన్నాడు ఆక్రోశిస్తూ. అయితే పెద్ద కొడుకు ఊరుకోలేదు. "నాన్నా! నీవు బ్రతికినా చచ్చినా మాకనవసరం. నీ బ్రతుకైనా, చావైనా ఆస్తి మా స్వాధీనం కావడానికే ఉపయోగపడాలి" అన్నాడు ఖండితంగా.

• • •

వెంకటప్పయ్య నిద్ర లేచాడు. రోజూ గుర్రున గురక పెట్టి నిద్రించే వెంకటప్పయ్య ఒక్క రాత్రి నిద్ర లేమితో ఏనుగంతవాడు పీనుగ అయినాడు. లేచేసరికే ఇద్దరు మనుష్యులు వచ్చారు. మొదటివాడు తమ ఇంట్లో సత్యనారాయణవ్రతం వుందనీ, రెండవవాడు తద్దినం పెట్టించాలనీ, కోరారు, వెంకటప్పయ్య వాళ్ళను అలవాటు ప్రకారం కాదనలేక పోయాడు కాని వెళ్ళిన దగ్గరనుంచీ విచారిస్తూ కూర్చున్నాడు...

ముఖం కడుక్కోవడానికి వేపపుల్లకై చెట్టు వద్దకు వెళ్ళాడు. ఈ లోపలే మరణం గుర్తుకు వచ్చింది మరణించే రోజున ఇలా కాలం వృధా చేయవచ్చునా? ... తక్షణం ఆ ప్రయత్నం మానివేశాడు. గబగబా బావిదగ్గ నిలబడి నాలుగు బొక్కెనలు నెత్తిన పోసుకుని సంకల్పం చెప్పాడు. సంకల్పం పలికే నోటికి చేయవలసిన మనస్సుకూ మాత్రం ఏమి పొత్తు లేకుండా పోయింది. తులసి కోటచుట్టూ ఒక ప్రదక్షిణం చేశాడు. రెండవ ప్రదక్షిణంలోనే అవ్యవస్థ ప్రవేశించింది. మూడవ ప్రదక్షిణం అసలు చేయనేలేకపోయాడు ... సంధ్యావందనానికి కూర్చున్నాడు...దాదాపు అరగంట నిర్విరామంగా కుస్తీ పట్టాడు మనస్సుతో. కాని విజయాన్ని

"ఏరా, నా రచన ఎల్లా వుంది?"

"నీ రచన, నీ మొహంలా వుంది!"

"ఊఁ హూఁ! మరి నా మొహం ఎల్లా వుందిట?"

"ఏడిసినట్టుంది!"

టి. కృష్ణావధాని, అనపర్తి.

పొంగలేకపోయాడు... పర్యవసానంగా కళ్ళ నీళ్లతో కూర్చున్నాడు.. ఈ రకమైన అవ్యవస్థతోనే పదకొండు గంటలవరకు గడిపాడు.

ఇంతలోకే సత్యనారాయణ వ్రతంవాళ్లు వచ్చి పిలిచారు. పంచి చేతపుచ్చుకొని లేచాడు. కాని నడవలేకపోయాడు. అతని ఎదురుగా త్రిశూలం పట్టుకున్న రుద్రుడు-కన్పడుతున్నాడు. భయంతో రిక్షా ఎక్కాడు వెంకటప్పయ్య. రిక్షా నడుస్తోంది. ఒక క్షణంలో తాను ఎక్కింది మహిషవాహనమని భ్రాంతి కల్గింది. రిక్షాను తొక్కుతున్నవాడు యమధర్మరాజువలె కన్పడాడు. కెవ్వున కేక పెట్టాడు వెంకటప్పయ్య. రిక్షా వ్రతం చేయించవలసిన ఇంటికి బదులు ఆసుపత్రికి మళ్లింది.

ఆసుపత్రిలో వైద్యులిచ్చిన ఇంజెక్షన్‌తో త్వరగానే స్పృహలోకి వచ్చాడు వెంకటప్పయ్య. ఆ మరుక్షణంలోనే దారేషణ. ధనేషణ. పుత్రేషణ. పిశాచాలలాగా వెంబడించాయి. తాను మరణిస్తే తన సంతానానికి కేమిటిగతి? తన భార్యకెవరు దిక్కు? తన కుటుంబాన్ని తనలాగా ఆదరించే వాళ్లెవరు?... నోటితో గీతా శ్లోకాలు వల్లిస్తున్నాడు. కాని మనసుమాత్రం భార్యచుట్టూ తిరుగుతున్నది. బహిరంగానూ, అంతరంగికంలోనూ అల్లాడి పోతున్నాడు. వెంకటప్పయ్యకి మృత్యుణ్ణి ఏమందూ కాపాడలేనట్లు, స్థితప్రజ్ఞణ్ణి ఏవిషయవాంఛ చలింపజేయనట్లు ఆజీర్ణవ్యాధి పీడితునికి ఏ మధురపదార్థమూ సహించనట్లుగా వెంకటప్పయ్యను ఏ గీతా శ్లోకాలూ ఏ నమక చమకాలూ ఓదార్చలేకపోయాయి. మృత్యుదేవత అతని కళ్ళముందు కరాళనృత్యం చేస్తున్నది... మందుగ్లాసుతో వస్తున్న నల్లని నర్సు కన్పడితే యముడు పంపిన భూతకిలా కన్పించి కెవ్వున కేకవేశాడు... నర్సు బెదిరిపోయి గ్లాసు జారవిడిచింది... వెంకటప్పయ్య స్పృహలోకి వచ్చాడో? రాలేదో మరి!!

* *

షణ్ముఖం పిళ్లై నిద్రలేచాడు. రాత్రి పొద్దుపోయేవరకూ వ్రాసిపెటిన ఉత్తరాలన్నీ పోస్టు చేశాడు. ఒక్కొక్క ఉత్తరం ఒక్కొక్క అగ్ని పర్వతంలా పనిచేసేటంత శక్తిని తనలో నింపుకొన్నది. ఒక్కొక్క ఉత్తరం ఒక్కొక్క సంసారాన్ని ముక్కలు చెక్కలుగా చేసి ధృఢాల కొంపలను విసిరివేసేటంత శక్తిగలది. షణ్ముఖం తృప్తిగా నవ్వుకున్నాడు..

కాలకృత్యాలు నిర్వహించి స్వంత కారుమీద నాగమణి ఇంటికి వెళ్ళాడు నాగమణి ప్రముఖ



ఫిలడల్ఫియాకు చెందిన నలుగురు కళాకారుల బృందం భారతీయ సంగీత వాయిద్యాలను పరిశీలిస్తున్న దృశ్యం

సంఘసేవిక. ఆమె సహాయం లేకుండా అక్కడ ఏ రాజకీయ నాయకుడూ నెగ్గురాలేడు. లోపలికివస్తున్న పిళ్లైని చూసి "హాయ్ ఫ్రెండ్! పొద్దున్నే వచ్చావు? ఏమిటి విశేషం?" అని లోనికి తీసుకొనివెళ్ళింది... ఐదు నిమిషాల్లో ట్రేలో సోడా కలిపి రెండుగ్లాసులు. టిఫెన్ టేబిల్ మీద పెట్టాడు నౌకరు... పిళ్లై నాగమణి కళ్ళల్లోకి మత్తుగా చూచాడు. నాగమణి నిర్లక్ష్యంగా బ్రెడ్‌ను కోస్తున్నది. ఏదో ఆవేశంతో పిళ్లైలేచి ఆమెను గట్టిగా పట్టుకున్నాడు. నాగమణి కోపంగాచూస్తూ ఏమిటీ న్యూసెన్సు? అన్నది బ్రెడ్‌కొరుకుతూ. "చావబోయే ముందు కోరిక" అన్నాడు పిళ్లై ఆమె పెదవులను చుంబింపబోతూ—

నాగమణి అతన్ని కుర్చీలోకినెట్టి "ఏడిచినట్లుంది సరసం. టిఫెన్ కానీ" మంది—

ఫలహారం ముగించి పిళ్లై చెప్పాడు "నాగూ. నేను ప్రస్తుతం వేసుకు వచ్చిన కారును నీకు శాశ్వతంగా ఇవ్వబోతున్నానని. నాగమణి ఈ మాటలకేమి సంతృప్తి చెందినట్లు కన్పించలేదు సరికదా విసుగుదలను ప్రదర్శించి అన్నది "నాకా డొక్కు కారు ఏమీ అక్కరలేదు. నీ ఇల్లు నా పేర పెట్టు" అను.

"అయ్యో! నా పెళ్లాం బిడ్డలో?" అన్నాడు పిళ్లై.

"నెత్తిని చెంగువేసుకొని పోతారు. నాకేం." ఓరగా చూస్తూ దొంగ నవ్వుతూ పిళ్లై కోరమీసాన్ని పట్టుకొని అటూ ఇటూ ఊపింది. పిళ్లై తన్మయంలో పడిపోయాడు. మధ్యాహ్నానికి కాని ఆ మత్తు వదలలేదు...

మధ్యాహ్నం ఆలస్యంగా ఆఫీసుకు వెళ్లాడు. ఆఫీసులో తన మాట వినడంలేదనీ, తనకు శత్రువులనీ భావించిన వాళ్ళందరికీ టెర్మినేషన్ ఆర్డర్ ఇచ్చాడు. ఏదో కారణం కల్పించి ప్యూన్ రంగన్నను గదిలోకి పిలిచి రూళ్ళకర్రతో పశువును బాదినట్లు బాదాడు. లోగడ పై ఆఫీసర్ తనిఖీకి వచ్చినప్పుడూ అందరూ తనకు అనుకూలంగా చెబితే "సజాయితీ-సత్యసాక్షి" అంటూ రంగన్న తనకు వ్యతిరేకంగా ఒక అంశాన్ని చెప్పాడు. అందుకు ఇంతకాలం నుండీ వేచివున్నాడు. రంగన్న బంధువులు వస్తాదులు. ఆతనినేమన్నా అంటే తన్ను చంపుతారని ఊహించుకున్నాడు. మరి ఇప్పుడో? చావబోయే తనకిక భయమేమిటి??

సూర్యుడు మలిదశ చేరుకొనేకొద్ది పిళ్లైలో పశుత్వం పెరిగిపోయింది. ఫోన్ చేసి రౌడీగంగులుని పిలిపించాడు. ఐదువందలు వాడికిచ్చి పద్మ ఇంటికి నిప్పంటించమని పంపాడు. పద్మ పిళ్లైను తిరస్కరించడమే కాదు. అవమానం కూడా చేసిన ఒక స్త్రీ. నాలుగుగంటలు కాగానే ఆఫీసు గది వదలి లాన్స్‌లోకి వచ్చాడు పిళ్లై. అతని మనస్సు మునిసిపల్ లావేటరీలాగా వుంది. అతని హృదయం రేగిన కందిరీగల తుట్టెలా వుంది. జుగుప్స స్థాయీభావంగా కల మూర్తీభవించిన భీభత్సంలా నిలబడ్డాడు పిళ్లై. మృత్యుదేవత నవ్వుతున్నట్లనిపించిందిపిళ్లైకు. పిళ్లై కూడా బాధలో వికటాటహాసం చేశాడు.... వెనకఅడుగుల చప్పుడు వినిపించింది... వెనుతిరిగిచూచాడు తనచేత టెర్మినేషన్ ఆర్డర్ పొందిన టెంపరరీ క్లర్కు రామారావు...

హోటల్లో

"ఆవడ ఉండిబోయ్"

"మాటలు తిన్నగా రానివ్వండి సార్. మీ ఆవిడ పుట్టింటికెళ్ళేరేమో. ఇక్కడ అడుగుతారేం!

వేదుల గోపాలకృష్ణమూర్తి, కరీంనగర్.

# మరణానికి ముందు

"ఎందుకు నాకీ ఆర్డరు ఇచ్చారు. క్రోధంగా ప్రశ్నించాడు రామారావు.

అది అడిగే హక్కు నీకు లేదు.

"ఆఫీసరువని మర్యాదగా అడుగుదామని వచ్చాను....

పరువులా మాట్లాడతావని భావించి రాలేదు.

రామారావు మాటలను అగ్నిగోళాల్లా మార్చి వదులుకున్నాడు.

"రామారావ్! నోరు మూసుకో! చేతనైంది చేసుకో, దిక్కున్న చోట చెప్పుకో!!" ముందుకు పాకిపోయాడు పిళ్లై..

రౌద్రరసం మానవుడిగా రూపొందించిన రామారావు బల్లపై దండయాత్ర చేశాడు. "నోరు మూయమంటావా నన్ను! ఇలాగే మూయిస్తాను"—లాగించి గడ్డంపైన గుద్దాడు పిళ్లై—ఒకే దెబ్బకు నేల కరిచాడు పిళ్లై—

• • •

ఇక మిగిలింది ఆనందరావు నిజానికి ఆనందరావునుగూర్చి వ్రాయవలసింది ఏమీ లేదు. ఎందువల్లనంటే ఆయన రొటీన్‌లో అణుమాత్రమైన విశేషం లేదు కాబట్టి. మామూలుగానే నిద్రలేచాడు. కాలకృత్యాలు ముగించి తోటపని చేశాడు.

స్నానానంతరం కొద్దిసేపు ప్రకృతిలో నిలబడి సూర్యోపాసన జరిపాడు. టిఫిన్ తీసుకొని తనకై వచ్చిన వారందరికీ మందులూ, మాకులూ వ్రాసి ఇచ్చాడు. హాస్పిటల్‌కు ఫోన్ చేసి చాలారోజులుగా రోజూ వాయిదా వేస్తున్న ఒక ఆపరేషన్ కేసుకు సాయంత్రం టైం ఫిక్స్ చేశాడు. పదినుండి పదకొండున్నర వరకు సరదాగా కుటుంబంతో కబుర్లు చెపుతూ గడిపాడు. పదకొండున్నర నుండి ఒంటిగంటవరకూ హాస్పిటల్లో రోగులతో కాలాన్ని వెళ్లబుచ్చాడు. ఒంటిగంటకు కారుపై ఇంటికివచ్చి భోంచేసి ప్రశాంతంగా నిద్రపోయాడు. మూడింటికి లేచి పడీనెత్తుకుని భార్య అందించిన టీని తృప్తిగా తాగాడు.

తిరిగి హాస్పిటల్‌కువెళ్ళి ప్రమాదకరమైన ఆపరేషన్‌ను ప్రారంభించాడు. ప్రతి రోజూ ఈ ఆపరేషన్ చేయడానికి ఏదో భయపడుతూ ఉండేవాడు అంతర్గతంగా. నిజానికది డాక్టరు మనఃప్రవృత్తికి చాలా కూడనిదేఅయినా ఈ కేసు విషయంలోమాత్రం ఏవో అజ్ఞాత శక్తులు పనిచేయడంవల్ల అలా ఉండిపోయాడు. నేడు ఆనందరావు మంచుకరిగిన సూర్యుడు. మబ్బులులేని చంద్రుడు మాయతొలగిన ఆత్మ. కాబట్టి నిర్భయంగా అవలీలగా ఆపరేషన్ ముగించాడు. అద్భుతమైన ఘనవిజయాన్ని సాధించాడు.

నుదుటి చెమట తుడుచుకొని చేతులు కడుక్కొని ఆరుగంటలకు ప్రదోష సమయానికి ఆనందరావు దేవాలయానికి వెళ్ళాడు. అనంతరం నేరుగా క్లబ్బుకువెళ్ళి చదరంగం బల్లముందు కూర్చున్నాడు. కాని...

అక్కడవున్నది ఒక్కడే! ఆనందరావు!!

చాలా సేపు ఎదురుచూచాడు తక్కిన ముగ్గురి కోసం!!

ఒక్కరూ రాలేదు... వస్తారన్న ఆశకూడా క్రమంగాపోయింది ఆనందరావుకు—

మార్కోపోలో వెలిగించాడు.

ఒక్కడే రెండువైపుల ఆటా, తానే ఆడాడు ఒక అరగంటసేపు.

ఫోన్ చేశాడు పిళ్లై ఇంటికి. సమాధానం వచ్చింది అదిపని కారులో అదుర్దాగా జనరల్ హాస్పిటల్‌కు వెళ్ళాడు...

ఒక గదిలో...

మూడు మంచాలు—

ముగ్గురు పేషెంట్లు...

ఆత్మహత్యకు సిద్ధపడి ఏదో మింగిన కోటేశ్వరరావు.

రక్తపోటు తీవ్రతరమైన వెంకటప్పయ్య—

ముఖం బద్దలైన షణ్ముఖం పిళ్లై—

ఐదు నిమిషాలు నిశ్చలంగా వాళ్ళను అలాగే చూస్తూ నిలబడ్డాడు ఆనందరావు—

అనంతరం మృదువుగా ఒక్కొక్కళ్లని చేతితో స్పృశించాడు..

వాళ్లు తన మిత్రులు

తనతోపాటు సంవత్సరాలకు సంవత్సరాలు గడిపిన వ్యక్తులు.

ఇంతలో హాస్పిటల్ డాక్టర్ రౌండ్లకు వచ్చాడు ఆనందరావునుచూచి విష్ చేశాడు.

ఇద్దరూ కాసేపు మాట్లాడుకున్నారు.


ఎలా వున్నాయి మన హాస్పిటల్ వ్యవహారాలు మామూలుగా ప్రశ్నించాడు గవర్నమెంటు డాక్టర్

"మనకాదు. "మీ" అనండి' అన్నాడు ఆనందరావు.

"అంటే." ప్రశ్నార్థకంగా ముఖం పెట్టాడు డాక్టర్.

సమాధానంగా చిరునవ్వు నవ్వాడు ఆనందరావు.

తర్వాత ఆనందరావు కారుపై ఇంటికి వెళ్లాడు ...తనకోసం ఎదురు చూస్తున్న వాళ్లందరితోనూ మాట్లాడాడు. మందులు నిర్ణయించాడు, అందులో




ఒకరిద్దరికి చందాలకు వస్తే వేసి పంపాడు.

లోపలికివెళ్లి తల్లి తండ్రి భార్యలతో కులాసాగా మాట్లాడుతూ ఒక గంట గడిపాడు ..

"భోజనానికి లేవండి అన్నది భార్య.

"ఒద్దు పాలుమాత్రం తెచ్చివ్వుచాలు" అన్నాడు ఆనందరావు.

"ఎందుకని? అదుర్దాగా ప్రశ్నించిందిఆమె.

"ఊరకనే"

మాటాడకుండా ఇంట్లోకి వెళ్లిపోయిందిఆమె.

కొద్ది నేపట్లో గ్రహించాడు ఆనందరావు తన కోసం ఆమెకూడా భోజనం మానేస్తున్నదని—

నవ్వుతూ లోపలికి వెళ్ళి "ఏయ్ ఏమిటింకా చిన్నపిల్లలా. ఈ పద్ధతి నాకు - సరే వడ్డించు నాకుకూడా" అన్నాడు.

ఇద్దరూ కబుర్లు చెపుతూ భోంచేశారు—

తృప్తిగా నవ్వుతూ కబుర్లు చెప్పాడు ఆనందరావు—

నవ్వు ఎక్కువై ఒకటి రెండుసార్లు తటుకోలేక కన్నీళ్ళు కూడా వచ్చాయి ఆమెకు.

—చేయి కడుక్కొని నిద్రిస్తున్న పాప బుగ్గమీదముద్దు పెట్టుకున్నాడు.

ఆనందరావు ఒంటరిగా గదిలోకి వెళ్లాడు.

భార్యను చూపులతోనే వారించాడు.

ఏకాంతంగా మేడమీద ఆరుబయలులో కూర్చున్నాడు...

చుట్టూ ఆకాశం...గాలి...నక్షత్రాలు...

ఎక్కడో దూరాన, సుదూరాన కారు హారన్ - రైలు కూత - ఫ్యాక్టరీ ధ్వని.

సన్నగా, చాలా సన్నగా ఏదో మందిరం నుండి భజనగీతాలు విన్పడుతున్నాయి ..

నక్షత్రాలు ఏవో సంగీతాన్ని ఆలాపిస్తున్నాయి...

దూరానవున్న టవర్‌క్లాక్ గడియారం పన్నెండు కొట్టింది.

అర్థరాత్రి అయింది—

అర్ధనిమీలిత నేత్రాలతో పరాత్పరాత్ తృప్తిగా నవ్వాడు ఆనందరావు.


ఆ తర్వాత...

ఏమైందో! ఏమో!!

అయినా మనకిక అది అనవసరం— ●

రూ 20/- లకు వాచి పొందండి

మేము కొత్తగా కని పెట్టిన స్కీము ద్వారా రు 147/- ల విలువగల రోమర్ పాప్యులర్ వాచి యీ 20/- లకే పొందండి. ఈరోజే ఆర్డరు చేయండి.



Romer Agencies
(A)
Box 1441, DELHI-